Postal Regd.No. VSP-142/07-09

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 3 | సంచిక : 23 | ఎడిటర్ : వై. కనకరాజు | 2009 ఆగష్టు 1-15 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.




(గతసంచిక తరువాయి.....)

సృష్టిని మనకి సక్రమస్థితిలో అప్పగించిన దేవుడు మనల్ని లెక్క అడుగరా? ఖచ్చితంగా అడుగుతారు. మన ప్రవర్తనకు తగిన ఫలం అనుభవింపజేస్తానన్న దేవుని మాటను బైబిల్లో చూడగలం. అలాగే త్రాసులో తూచగా నీవు కొంచెం తక్కువగా కన్పడుతున్నావని దేవుడు మనిషితో మాట్లాడిన మాటనూ బైబిల్లో చదువగలం.

మనిషి పుట్టుక చావులను గురించి ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఎందుకు పుడుతున్నారు, ఎలా బ్రతుకున్నారు, ఎందుకు చనిపోతున్నారు. ఇవన్నీ అనేకులకు జవాబులేని ప్రశ్నలే! నాది, నాదంటూ లోకమంతా సంపాదించాలనుకుని అనేకమంది బయల్దేరుతున్నారు. జీవితం ముగిసేలోపున కొందరు వారికోరికను తీర్చుకొనుటలో చాలామంది కృతకృత్యులైనట్లు, మరి కొందరు కానట్లు చరిత్రను, సమకాలీన సమాజాన్ని పరీక్షిస్తే గ్రహించగలం. లోకాన్ని సంపాదించిన వారు తర్వాత దినాల్లో వారెంత గొప్పగా లోకంలో బ్రతికినా, సంపాదించినా శాంతి లేని వారిగానే వారిలో కొందరిని గూర్చి చదివాం, మరి కొందరిని గూర్చి వింటున్నాం. అంతెందుకు ప్రపంచంలో ధనవంతులైన బిల్‌గేట్స్, వారెన్ బఫెట్లు సైతం తమ ఆస్తిని సమాజశ్రేయస్సుకై దానం చేస్తూ తరించారు. అందులోనే ఎంతో ఆత్మానందం పొందుతున్నామని చెబుతున్నారు. అదే ఒరవడిని ప్రఖ్యాత ధనవంతులెందరో అనుసరిస్తూ తమతోటివారికే గాక తుదకు పక్షుల, జంతువుల సంరక్షణకు కూడా తమ వితరణను ఉపయోగిస్తున్నారు. తద్వారా పర్యావరణ రక్షణలో పాలు పంచుకుంటున్నారు. ఇట్టి కోవకు చెందినవారందరూ మన ప్రభువైన యేసు మాటలను ఆచరించినవారే. ఆ మాటేంటో చూద్దామా...

**★ ఒకడు లోకమంతయు సంపాదించి తన్నుతాను**

(2లో....)

## ప్రభుత్వ స్థలాలు, రహదారులు, కూడళ్లలోనిర్మించే ప్రార్థనాలయాలకు చెక్ పెట్టిన సుప్రీం కోర్టు!

ఇకముందు ప్రభుత్వ స్థలాల్లోనూ, రహదారులపైనా, ముఖ్య కూడళ్లలోనూ జనజీవనానికి ఆటంకంగా పరిణమించే విధంగా ప్రార్థనాలయాలను నిర్మించకుండా తగిన చర్యలను తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. మతమేదైనా సరే, ప్రార్థనామందిరం ఎవరిదైనా సరే ఈ తీర్పులోకి వస్తాయి. 2006లో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ధాఖలైన వ్యాజ్యంపై విచారించిన ధర్మాసనం పై సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇప్పటివరకు ఉన్న వాటి విషయమై తొలగించే ప్రయత్నం చేస్తే శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశముందని న్యాయస్థానం అభిప్రాయ పడింది.ఇప్పటి వరకు ఉన్నవాటికి ఢోకా లేనట్లే! గాని ఇకపై ప్రార్థనాలయాలు అడ్డుగోలుగా నిర్మాణం కావని అందుకు ఈ తీర్పు ఎంతో ఉపకరిస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

## నిత్యావసర వస్తువులపై ప్రధాని సీరియస్

నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వదారులు, బ్లాక్ మార్కెటీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ప్రధాని ఆదేశించారు. ఈ విషయంపై రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అక్రమ నిల్వదారులపై చర్యలు తీసుకోడానికైనా మార్కెట్లో జోక్యం చేసుకోడానికైనా వెనకాడవద్దని చెప్పారు.అలా లేకుంటే ధరలను నియంత్రించడం సాధ్యం కాదన్నారు. ఈవిషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పని చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను పేదలపై ధరల భారం పడకుండా చూడాలన్నారు. సాధ్యమైనంతవరకు అందుబాటు ధరలకే నిత్యావసర వస్తువులు ప్రజలకు అందేట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నైరుతి ఋతుపవనాలు విఫలం కావటంతో వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభాన్ని అధిగమించడానికి అనుసరించవలసిన చర్యలపై ప్రధాని చర్చిస్తూ తగు సూచనలిచ్చారు. రైతులకు కావలసినవాటిని కొనేందుకు రుణాలను బ్యాంకుల ద్వారా అందించేట్లు చూడాలని ప్రధాన కార్యదర్శులకు సమావేశంలో ప్రధాని చెప్పారు.

**N**orth **E**ast **W**est **S**outh

## తెదేపాను వీడుట చారిత్రక తప్పిదం : దేవేందర్
## అంతపెద్ద మాటలొద్దు : బొత్స
## దేవేందర్ క్షమాపణ చెప్పాల్సిందే : తలసాని



తెలుగు దేశాన్న వీడి తాను చాతిత్రక తప్పిదం చేసానని ఆపార్టీ మాజీనేత దేవేందర్ అన్నారు. ప్రరాపాకి రాజీనామా చేసి తిరిగి తెలుగుదేశంలోకి చేరాలని నిర్ణయించుకున్నారు. ఆ సందర్భంలో ఆయన పైమాటను వాడారు. తనానాడు తీసుకున్న నిర్ణయం ఎంత తప్పో ఆయనకిప్పటికి అర్థమైనట్లుందని అయినా ఆయన రాక మాకేం అభ్యంతరం కాదని తెదేపాలో కొందరు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. తలసానైతే దేవేందర్ క్షమావణ చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. లేకపోతే తెదేపాకు గుడ్‌బై చెప్తానన్నారు. ఇంత జరిగినా దేవేందర్ తేదేపాలో పున:ప్రవేశం చేసారు. ఆ కార్యాక్రమానికి తలసాని హాజరై అందర్నీ ఆశ్చర్య పర్చారు. ఈ మధ్య కాలంలో తలసానికి ఇది మామూలైందని కార్య కర్తలు అనుకుంటు న్నారు.



దేవేందర్ తెదేపాలో నెం 2 గా వెలిగినా.... ప్రరాపా తరపున ఓటమి చెందారు. తలసానైతే సినీ గ్లామర్ మరియు సేవలతో ఈ మధ్య జనాన్ని ఆకట్టుకొన్న జయసుధపై ఓడారు. దేవేందర్ రెండూ చోట్లా ఓడారు. ఎలా చూసినా జంట నగరాల్లో తలసాని బెటరన్న వాదనలే తెదేపాలో బలంగా విన్పిస్తున్నాయి. చూడాలి మరి! రాబోవు రోజుల్లో తెదేపాలో ఇంకెన్ని సంగతులు విన్పిస్తాయో!! కన్పిస్తాయో!!!

ఇక దేవేందర్ వాఖ్యలపై రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.... దేవేందర్ 'చారిత్రక తప్పిదం' లాంటి పెద్దమాట వాడనవసరం లేదన్నారు. బొత్స మాటల్లో నిజముందంటున్నారు విశ్లేషకులు. తొలినాళ్లలో గుర్తింపిచ్చిన పార్టీని వీడి ఇంకో పార్టీలో చేరి అక్కడ అనుకున్నంత కన్పడక పోయేసరికి



దాన్నీ వీడి, మరలా మొదట గుర్తింపిచ్చిన పార్టీలో చేరుటకు 'చారిత్రక తప్పిదం' అన్న పదం వాడనవసరం లేదన్నారు. నాయకులూ.... మీరు వాడే పదాలు, వాటి అర్థాల విషయమై బహు పరాక్ అంటున్న విమర్శకుల, విశ్లేషకుల మాటలు కాస్త చెవిన పెట్టండన్న మీ కార్యకర్తల మాటలనైనా విన్పించుకోండి.

**దేవేందర్ బాటలోనే సొంత గూటికి తమ్మినేని, కళా వెంకట్రావు?**


## కరువు కోరల్లో ఆంధ్రప్రదేశ్ !
### కరువునుండి విడుదలకై మనం చేయాల్సిందేంటి?

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సక్రమంగా కురువక పోవడం వల్ల కరువు విస్తరిస్తుంది. నిత్యావసర వస్తువులకై ప్రజలు విలవిల్లాడే స్థితి ఏర్పడింది. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎన్నిచేస్తున్నా ఉపయోగం కన్పడుటలేదు. ఇకపై ప్రతిపక్షాలు కరువును ఆయుధంగా చేసుకొని ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి సమాయత్తమవుతున్నాయి. ఇక వర్షాలు కోసం ప్రభుత్వం చేసిన అన్ని ప్రయత్నాలు వృథా అయినట్లే! రెండోసారి ముఖ్యమంత్రైన రాజశేఖరరెడ్డికి ఇది విషమ పరిక్షేనని క్రైస్తవ, క్రైస్తవేతర ప్రముఖులు తమ అభిప్రాయం వెల్లిబుచ్చుతున్నారు. రాబోవు కాలం ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై కొందరు క్రైస్తవ పండితులు చెప్తూ..... పాలకులు దేవునికి చెందాల్సిన మహిమ దేవునికే చెల్లించాలంటున్నారు. దేవుని మహిమను మనుష్యులు పొందేందుకు ప్రయత్నిస్తే ఇట్టి పరిస్థితులే వస్తాయని బైబిల్లో అనేక చోట్ల చూడగలమని చెప్తున్నారు. అందువల్ల ఇకపైనైనా దేవుని మహిమ దేవునికి, రాజుకివ్వాల్సిన మహిమ రాజుకి, ప్రజలు పొందే మహిమ ప్రజలకి చేందేట్లు పరిపాలనలో తగు జాగ్రత్త వహిస్తే చాలంటున్నారు. ప్రభుత్వం కోసం, సుభిక్షమైన పాలన కోసం ప్రార్థించాల్సిన అవుసరత మనందరిపై కూడా ఉందని ఎరిగి ప్రార్థిద్దాం. అందుకోసం నిరంతరం ప్రార్థనాపూర్వకంగా వాక్యపఠనం చేస్తూ ప్రార్థించాలంటున్నారు.

**★ 'ఆయన' ఆజ్ఞ ఇయ్యగా జలరాసులు ఆకాశమండలములో పుట్టును, భూమ్యంత భాగములలోనుండి 'ఆయన' ఆవిరి ఎక్కజేయును, వర్షము కలుగునట్లుగా 'ఆయన' మెరుపులు పుట్టించును, 'తన' ధనాగారములలోనుండి గాలిని రావించును.**

వర్షాలు కురిసి దేశం సుభిక్షంగా ఉండేందుకు కారకుడు దేవుడేనని పైనున్న బైబిల్ మాటను బట్టి నమ్ముదాం. ఆయన చేసే కార్యాలు ఆయన్నే చేయనిద్దాం. అందుకు తగ్గట్లు మనం జీవించుటకు ఇష్టపడదాం.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం




(మొదటిపేజీ తరువాయి.....)

**పోగొట్టుకొనుయెడల, లేక నష్టపరచుకొనినయెడల వానికేమి ప్రయోజనము?**

మనుష్యుల్లో సేవలు చేయాలన్న ఆలోచన అధికంగా కలుగుట లోకానికి ఎంతో మేలుచేస్తుంది. అనేకులలో మార్పు తీసుకొస్తుంది. తద్వారానే ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడుకోగలం. లేనియెడల ఈ లోకం నాశనం వైపు మరింత వేగంగా పయని స్తుందనుటలో సందేహంలేదు. మనుష్యుల హృదయాల్లో మార్పు రావాలి. అందుకే దేవుడు మనహృదయాలను అడుగుతున్నట్లు బైబిలు బయల్పరుస్తుంది. మనలో ఎవ్వరి హృదయం ఎటువంటిదైనా అది దేవునికి అర్పిద్దాం. దేవుడు దాన్నో ఉన్నత హృదయంగా మార్చగలరు. మనద్వారా మరనేకులు అలా మారేట్లు చేయగలరు. దేవునికి హృదయాన్ని అర్పించుటెట్లు అన్న దానికి సమాధానం సంపూర్ణంగా లభించే గ్రంథం బైబిలు. అందు దేవుని మాటలు ఆయన ఉద్దేశ్యాలను బయల్పరుస్తాయి. తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన చేసిన ప్రతికార్యం మనకోసమేనన్నది బైబిలు తేటతెల్లం చేస్తుంది. యేసు పలికిన ప్రతిమాట జీవంగలది. ఆ మాటలే మనల్ని నడపాలి. తద్వారా మన హృదయాలు మార్పు చెందాలి. అయినా మనలో ఎవరైనా మార్పుచెందలేదంటే వారు దేవుని ఎరుగనివారే సుమా! అట్టివారిని గూర్చి బైబిలేమంటుందో చూద్దామా మరి....

**★ వేంము మా దేవుడైన యెహోవామాట వినలేదు గనుక ఆయన తన సమస్త కార్యముల విషయమై "న్యాయస్థుడైయుండి", సమయము కనిపెట్టి, ఈ కీడు మా మీదికి రాజేసెను.**

పై మాటలెంతగా మనుష్యులను హెచ్చరించుచున్నవో గమనించండి. దేవుడు మనపై ప్రేమతోనే ఆమాటలు బైబిల్లో వ్రాయించారు. కీడు ఎందుకు వస్తుందో దేవుడు మనకు తెలియజేసారు. అవి చదివిన మనం బుద్ధివంతులవ్వాలి. వివేకవంతులమై మెలగాలి. మనకోసం ముందు జాగ్రత్తగా మనపై గల తన అపారమైన ప్రేమను చాటేందుకు వాటిని వ్రాయించిన దేవుడెంత 'న్యాయస్థుడో' ఆలోచించండి. తన ప్రేమకు, ఉగ్రతకు కారణమైయ్యే ప్రతి విషయాన్ని బైబిల్లో వ్రాయించి మనకిచ్చిన దేవునికి స్తోత్రములు చెప్పకుండా ఉండగలమా! ఉండలేము. అందుకు దేవునికి స్తోత్రము. మనం మేలైన వాటిని వెంబడిస్తూ, ఆచరిస్తూ జీవనం సాగిస్తుంటే మనకేం కొదువ? అంతటా అన్నిటా సమృద్ధే! అట్టిస్థితిని మనం పొందేందుకు ఒక్కోసారి లేఖనాలు మనకి సంక్లిష్టంగా కన్పడినా వాటియందే ఆనందిస్తూ నేర్చుకొందాం. నేర్చుకొన్నది అనేకులకు తెలుపుదాం. మన క్రియల్లో గల న్యాయాన్యాయాలను చూచే 'న్యాయస్థుడైన' దేవుడు ఎల్లప్పుడు తన కన్నులారా మనల్ని చూస్తున్నాడని గుర్తుంచుకొందాం.

మనమెలా ప్రవర్తించినా..... లోకమెరుగని విధంగా మన క్రియల్ని దాచినా... మనిష్టప్రకారం జీవించినా... మన కోరికల చొప్పున చలించినా "వీటన్నిటిని బట్టి దేవుడు మనల్ని తీర్పులోకి తెచ్చునని జ్ఞాపకముంచుకొనుమని" బైబిలు చెబుతున్న మాట నమ్ముట మనందరికి శ్రేయస్కరం! కాదంటారా?

**తెల్సుకోండి!**

***లైసెన్సుల జారీకి 'అసలు' ఖర్చెంత!***

- ❑ లెర్నర్ లైసెన్సుకు రూ.60/-లు
- ❑ టూ వీలర్ రూ॥ 390/-లు
- ❑ హెవీ లైసెన్సుకు రూ 850/-లు

(కొసరు ఖర్చులు ఆయా ఏజెంట్ల దయాదాక్షిణ్యాలపై ఆధార పడుంటాయట!)

***పోలీసులో వ్యక్తిని తీసుకెళ్తే...?***

అందుకు గల కారణాలు, ఫిర్యాధు చేసిన వారి వివరాలు, నమోదైన నేరానికి సంబంధించిన వివరాలు సెక్షన్ 7(1) ద్వారా పొందొచ్చు. అది వ్యక్తి స్వేచ్ఛకు సంబందించిన చట్టం కాబట్టి దానికి సంబంధించిన వివరాలు వారు 48 గంటల్లోనే ఇవ్వాలి.

**టిప్స్**

## మాడువాసనకు తమలపాకు

వంట చేస్తున్నప్పుడు కొన్నిసార్లు ఏమరుపాటు వల్ల కూరలు మాడిపోతుంటాయి. అలా అని వాటిని పారేయకండి. ఓ చిన్న చిట్కాతో దాన్ని మళ్లీ నిమిషాల్లో రుచికరంగా మార్చుకోవచ్చు. అందుకు ఏం చేయాలంటే... మాడిన వంటకాన్ని పైపైన తీసి వేరే పాత్రలో వేయండి. ఇప్పుడు దీనిపై రెండు తమలపాకులు ఉంచి.. సన్నసెగపై మరోసారి వేడిచేయండి. ఐదునిమిషాలయ్యాక దింపేయండి. మాడువాసన చెత్తో తీసేసినట్లుపోతుంది.

## పాలు చేర్చండి

లెక్కప్రకారం నీరు పోసినా కూడా అన్నం ఒక్కోసారి సరిగా ఉడకదు. అలాగని నీరుపోసి మళ్లీ ఉడికిస్తే మరీ మెత్తబడిపోతుంది. అలాంటప్పుడు ఇలా చేయండి. స్టౌ ఆపేసి వేడిఅన్నంపై కాసిని పాలు చిలకరించి మూతపెట్టి ఉంచండి. ఆ ఆవిరికి కాసేపట్లో అన్నం.... అడుగంటకుండా పొడిపొడిగా తయారైపోతుంది.

## కావలెను

ప్రతిజిల్లాలో క్రైస్తవనాడు ఉపకార్యాలయాలను ప్రారంభించాలనుకుంటున్నాం. కార్యాలయ నిర్వాహణ, జిల్లాలో గల ముఖ్య సంగతులు మరియు సంఘాలలో జరిగే కార్యక్రమాల వివరాలు సేకరించుట యందు ఆసక్తి గల వారు సంప్రదించండి.

ఫోన్స్ : 9490266640, 9346960601

క్రైస్తవనాడు మరింత విస్తరింపజేయుటకు పెట్టుబడి పెట్టుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి.

**లోకోక్తులు**

- ❁ విద్యప్రధాన లక్ష్యం వ్యకిత్వ వికాసమే-హెర్బర్ట్ స్పెన్సర్.
- ❁ భవిష్యత్తు చేస్తున్న ఉద్యోగంలో ఉండదు. చేస్తున్న మనిషిలో ఉంటుంది - జార్జిక్రౌన్
- ❁ చాలినంత చీకటిఉన్నప్పుడే నక్షత్రాలను చూడగలం.

**మీకు తెలుసా!**

❍ ఇంట్లో ఉండేవాళ్లు ఎక్కువగా నడవరనుకుంటాం కాని ఏదో ఓ పనికోసం (ఇంట్లోనే) నడిచే దూరం సంవత్సరానికి సగటున నాలుగుమైళ్లు ఉంటుంది.

❍ రెండు కంటే ఎక్కువ సిడిలు వెంటపెట్టుకుని మెక్సికో వెళ్లటం చట్టరీత్యా నేరం

❍ పూర్వం ఈజిప్టు డాక్టర్లు ఆపరేషన్ చేయాలంటే భయపడేవారట. ఒకవేళ ఆపరేషన్ ఫెయిలై పేషెంట్ చనిపోతే, వెంటనే ఆ డాక్టరు చేతులు నరికేసేవారట.

❍ మగాళ్లకు ఊడి పోయినట్టుగానే మగ కోతులకూ తలపై వెంట్రుకలు ఊడిపోతాయట.



రియల్ ఎస్టేట్ రంగంలో 30 ఏండ్ల అనుభవమున్న సంస్థ
కిరణ్ క్రిష్ణ రియల్ ఎస్టేట్స్ & కన్‌స్ట్రక్షన్స్ ఛైర్మన్
గౌ॥ శ్రీ **వి. కృష్ణ ప్రసాద్** గార్కి
మా **హృదయపూర్వక కృతజ్ఞతలు**
**- వై. కనకరాజు & ఫ్యామిలీ**

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

క్రైస్తవనాడులో మీ ఏడ్ B/W లో రూ. 200/-.COLOUR లో రూ. 300/-

చర్చి పేరు :
అడ్రసు :
ఈ సైజు సేంపిల్‌గా ఇవ్వబడింది.
ఆదివారం ఆరాధన : ఉ॥ 10-12:30 గం॥ల వరకు
బుధవారం (బైబిల్ స్టడీ) : సా॥ 7 - 8:30 గం॥ల వరకు
శుక్రవారం (ఉపవాస ప్రార్థన) : ఉ॥ 10గం॥ - మ॥ 1గం॥ వరకు
కాపరి ఫోటో

మీ చేతిలో ఉన్న క్రైస్తవనాడు పేపరు ఆసాంతం మీరు చదివారా? మీకు నచ్చిన అంశాన్ని ఫోన్, ఎస్.ఎమ్.ఎస్., ఉత్తరం... ఏదో ఒక రూపంలో తెలియజేయండి. మునుపటి పేపర్లలో ఇంకా మీకు నచ్చిన అంశాలు ఉండొచ్చు అన్న నమ్మకం కలిగి వాటిని చదవాలనిస్తే... మీ ఇంటికి పంపేందుకు మేం సిద్ధం. సంప్రదించండి, సహకరించండి, దేవుని (వాక్యం) లో బలపడండి.

రండి! వినండి!! రక్షణ పొందండి!!!

ప్రభువు చిత్తమైతే

# బైబిలు బోధనా సభలు

తేదీలు : 2009 సెప్టెంబర్ 8,9,10 (మంగళ, బుధ, గురువారాలు)
సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు సభ ప్రారంభం.
స్థలము : బేతేల్ అసెంబ్లీ ఎదురు గ్రౌండ్స్ , మొదటి బస్టాప్, పి.ఎమ్.పాలెం, విశాఖపట్నం-41

ప్రసంగికులు
రెవ. **జొహనన్ చెల్లి** గారు
(బాప్టిస్టు సంఘాల డైరెక్టర్, బెంగుళూరు)
బ్రదర్ **గండి సామ్యూల్ జాన్** గారు
(డైరెక్టర్, బేతేల్ అసెంబ్లీ, విశాఖపట్నం)

టి.వి. గాయకులు డా. ఎజ్రా శాస్త్రి గారు మరియు వారి బృందంచే ఆధ్యాత్మిక గీతములు వినిపించబడును

అందరూ ఆహ్వానితులే

కుటుంబ సదస్సు
సెప్టెంబర్, 2009 8,9,10 తేదీలలో ప్రతి రోజు ఉ॥ 9గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు

ఆహ్వానించువారు :
మధురవాడ క్రిష్టియన్ ప్రేయర్ ఫెలోషిప్, డాక్‌యార్డ్ ప్రేయర్ ఫెలోషిప్ మరియు విశాఖ బేతేల్ అసెంబ్లీ మినిస్ట్రీస్

నిర్వాహకులు : పాస్టర్ గండి అబ్రహాం జాన్
వివరాలకు : 9948641703, 9396863752, 0891-2781179

ప్రార్థించండి!
సహకరించండి!!
క్రైస్తవనాడు మరింత విస్తరించేందుకు పెట్టుబడికై చూస్తున్నాం. అవకాశం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
9490266640
9346960601

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు,టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు.

అడ్వర్టైజ్‌మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి : 3 సంచిక : 23 1-15 ఆగష్టు, 2009



# తృప్తి కలిగుండాలి

ఉన్నదాంట్లోనే తృప్తికలిగుండాలని అందరూ చెప్పేవారే! కాని ఆచరించేవారే అతి తక్కువ. నిజానికి ప్రతి మనిషి అలానే తృప్తిచెందడం మొదలెడ్తే పురోగతి అక్కడితోనే ఆగిపోయుండేదన్నది నిజం! ఎందరో మహానుభావులు ఉన్నవాటితోనే సరిపెట్టుకోక సాటిమానవులకు మరింకేదైనా మేలు చెయ్యాలని ఆశించారు. వారి కృషి ఫలితమే మన తరం వారందరూ ఎన్నో ప్రయోజనకరమైన వస్తువులను, వైజ్ఞానిక పరికరాలను చూడగలిగాం, ఇకముందు కూడా మరెన్నో చూడగలం. అట్టివాటినెన్నిటినో కనిపెట్టి రాబోయే తరాలకు అందించిన మహానుభావులను ఈ సమయంలో ఓసారి తలంచుకొని కృతజ్ఞతలర్పిద్దాం. అయితే వారు ఉన్నవాటితో తృప్తిచెందలేదంటే కారణం.... దానికో అర్థం పరమార్థం ఉన్నాయని వారి అసంతృప్తే మరెన్నో ఆవిష్కరణలకు నాంది అయిందని మనకు తెలుసు. వారు సాటివారికొరకు మేలైనవి అందించారు. అలా అందించుటకు ఆయాసమయాల్లో వారి దగ్గరున్న వనరులనే వినియోగించుకున్నారు. వాటితోనే తృప్తి చెంది రాబోవు తరాలకు అనుహ్యమైన వాటిని అందించారు. వారి తృప్తిలో సంతృప్తి కనబడుతుంది. వారి అసంతృప్తి తర్వాత తరాలకు దీవెనగా మారింది. ఆలోచిస్తే ఇదెంతో గొప్ప విషయంగా కన్పడుతుంది. మరి నేటి దినాల్లో మనిషి తృప్తి దేంట్లో చెందాలి? అసంతృప్తి దేంట్లో చెందాలి? అన్నది ఆలోచించాలి!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై. కె.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 52

బైబిల్ — దేవుని మాట × సైన్స్ — శాస్త్రజ్ఞుల మాట



"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

**★ పరమాకాశములారా, ఆకాశముపైనున్న జలములారా, ఆయనను స్తుతించుడి. యెహోవా ఆజ్ఞ ఇయ్యగా అవి పుట్టెను.**

అంతరిక్షంలో కొన్ని కోట్ల నక్షత్రాలు, గ్రహాలు, గ్రహ సముదాయాలు, నక్షత్ర మండలాలు, గ్రహ శకలాలను గూర్చి మనం ఒక్క సారి ఆలోచిస్తే ఆశ్చర్యాన్నిగొలిపే సంగతులు, వింతలు, విడ్డూరాలు కన్పడుతూనే ఉన్నాయి. శాస్త్రజ్ఞులు చేసిన పరిశోధనలు వాటిలో విజయాలు, అపజయాలు మనం చూస్తునే ఉన్నాం. కాని వారు ఏది చెప్పిన మనం వింటూనే ఉన్నాం. నిజమనే నమ్ముతున్నాం. వారి మాటల్లోనే భూమి శుక్రుడు జంట గ్రహాలని చెప్పున్నారు. వాటి వివరాలు ఎంటో తెలుసుకుందాం.....

శుక్రగ్రహం దూరంలోనే కాకుండా పరిమాణంలోనూ భూమితో కొన్ని సన్నిహిత పోలికలనే కలిగి ఉందని చెప్తున్నారు. సూర్యుని నుండి తొలి ఉపగ్రహమైన బుధుని తర్వాత రెండవ స్థానం శుక్రునిదే. మూడవ స్థానంలో ఉన్న భూమి అప్పట్లో దాదాపు శుక్రునితో కలిసిపోయి ఉండేందని, రెండూ కవల గ్రహాలేనని 'వీనస్ ఎక్స్‌ప్రెస్' పంపిన ఆధారాలనుబట్టి శాస్త్రవేత్తలు అర్థం చేసుకున్నారట. కానీ, సుమారు 450 కోట్ల సంవత్సరాల కిందట శుక్రగ్రహంపై మహా ఘోర ఉపద్రవమేదో సంభవించి ఉంటుందని వారు ఊహిస్తున్నారు.

"శుక్రుని హరితగృహ వాయువుల ప్రభావం ఆ గ్రహాన్ని మహోన్మాదపు ఉష్ణ కొలిమిలోకి నెట్టివేసి ఉంటుందట. అప్పుడు అక్కడి ఉపరితలం మీది జలమంతా శుష్కించిపోయిందట. బొగ్గు పులుసు వాయువుతో నిండిన అక్కడి వాతావరణం అసాధారణ ఒత్తిడితో నలిగిపోయి సల్ఫూరిక్ యాసిడ్ మేఘాలుగా మారి గ్రహాన్ని కలిపిందట. ప్రస్తుత శుక్రగ్రహం భూమికి పూర్తి విభిన్నమైన పోకడలతో ఉంది. అక్కడి అత్యధిక ఉష్ణోగ్రత, అసాధారణ ఒత్తిడి, మహా సమ్మేళనాలు వంటివాటి విషయంలో అది భూమిని ఏ మాత్రం పోలి లేదు. అయితే ఇప్పుడు మనం అర్థం చేసుకుంటున్న విధానాన్నిబట్టి మాత్రం ఆనాటి శుక్రగ్రహం చాలా వరకు భూమిని పోలి ఉన్నట్లే తెలుస్తుంది" అని వీనస్ ఎక్స్‌ప్రెస్ టీమ్ ప్రాజెక్ట్ శాస్త్రవేత్త డాక్టర్ హాకన్ స్వెధమ్ పేర్కొన్నారు. సౌరవ్యవస్థ ప్రారంభదశలో ఈ రెండు గ్రహాలు దాదాపు ఒకేలా ఉన్నాయని, తర్వాత విభిన్నమార్గాల్లో స్వీయ పరిణామం చెందాయని ఆయన వివరించారు. అయినా ఒకే విధమైన నియమాలు, వివరణలు రెంటికీ వర్తిస్తున్నాయిని ఆయనంటున్నారు.

శుక్రగ్రహ వాతావరణం కాంతిపుంజాలతో నిండి ఉన్నట్టు ఆ గ్రహంపైకి ప్రయోగించిన ఇదివరకటి మిషన్ తగిన ఆధారలను వెల్లడిచింది. ఇప్పుడు 'వీనస్ ఎక్స్‌ప్రెస్' అందించిన సమాచారం దీనిని చాలా స్పష్టంగా స్థిరపరిచిందని ప్రాజెక్ట్ శాస్త్రవేత్తలు చెప్పారు. సుదీర్ఘకాలం కిందట శుక్రగ్రహం చాలా తేమతో ఉంది. భూమిమీది ద్రవనీటి అఖాతాలను పోలిన సముద్రాలు అక్కడ ఉండేవి. అదే రకమైన అఖాతాలు ఒకప్పుడు కుజ (అంగారక) గ్రహంపైనా ఉండినట్లు స్వెధమ్ తదితరులు భావిస్తున్నారు. "కాలక్రమంలో అఖాతాలన్నీ మరిగిపోయి నీరంతా ఆవిరై వాతావరణంలో కలిసింది" అని ఆయనన్నారు. అక్కడి వాతావరణం లోంచి కణాలు ఎలా తప్పించుకున్నదీ వీనస్ అంతరిక్ష నౌకలోని అత్యాధునిక పరికరాలు శాస్త్రవేత్తలకు వెల్లడించాయి. అక్కడి అయాన్లలో ఆక్సిజన్, హైడ్రోజన్ అయాన్లు నీటి నిష్పత్తికి అనుగుణంగా ఉండటం గమనార్హం. దీంతో శుక్రగ్రహం మీది సహజ సిద్ధమైన జలసంపద రోదసీలోకి ఎలా భాష్పీభూతమైందీ తెలుసుకునే క్రమంలో పరిశోధనలు చేస్తూనే ఉన్నారు.

*దేవుడు చేసిన ప్రతి వస్తువులోను ఏదో ఒక తేడా ఉంటుంది. అది మానవ కళ్యాణం కొరకే.*

***★ యెహోవా ప్రతి వస్తువును దాని దాని పని నిమిత్తము కలుగజేసెను***

*ఒకదానిలాగ మరొకటి ఉండకుండా తన సృష్టి కార్యక్రమాల్లో చేసినట్లు బైబిల్లో మనం చూస్తాం. అట్టి జాగ్రత్తలు తీసుకున్న దేవునికి మనపై ఎంత ప్రేమో కదా అన్పించుటలేదూ..! దేవుని జ్ఞానంలో ఇప్పటివరకూ మనుష్యులు కనుగొన్నది 10 శాతం మాత్రమేనని చెప్తున్నారు. మిగిలిన 90 శాతం ఎప్పటికి కనుక్కుంటారో వేచి చూడాల్సిందే. కనుగొనుట బహు కష్టమని బైబిలును బట్టి మనం చెప్పగలం.*

***★ ఆయనను గూర్చి మనకు వినబడుచున్నది మిక్కిలి మెల్లనైన గుసగుస శబ్దము పాటిదే గదా.గర్జనలు చేయు ఆయన మహా బలము ఎంతైనది గ్రహింపగలవాడెవడు?***

*ఆకాశపు అంచులే ఇప్పటిదాక మనం ఎరుగం. ఆయన ఆకాశవైశాల్యములను వ్యాపింపజేసినవారు అని బైబిల్లో చదువగలం.*

**★ నా (దేవుని) కుడిచెయ్యి ఆకాశ వైశాల్యములను వ్యాపింపజేసెను.**

దేవుడు ఆకాశవైశాల్యములను వ్యాపింపజేశారని చదివాం. దాని అంచు కనుక్కోగలమా! ఒక్క సారి ఆలోచించండి. దేవుడు అంతరిక్షం గురించే కాదు గాని మానవ శరీరం గూర్చి కూడా ఎన్నో మానవులకు తెలియని సంగతులు పొందుపర్చారు. వచ్చే సంచికల్లో వాటిని చూద్దాం.

**గమనిక : మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.**

**★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును.**

### మీకు తెలుసా!




క్రైస్తవుల్లో అనేకులకు జెరూసలెం పవిత్రనగరం. మొత్తం జనాభా సుమారు లక్షన్నర. అందులో పదోశాతమే అనగా 15 వేలమందే క్రైస్తవులట. ఆశ్చర్యంగా లేదూ?

## చర్చి అనే నాలుగ్గోడల మధ్య గొప్పోడివే?!
## మరి వీధిలో నీ సాక్ష్యమెలా ఉంది?

*వివరణ ప్రత్యేక సంచికలో....*

### లోకోక్తులు

❁ మంచి కార్యము తలపెట్టిన వారికి దృఢచిత్తము, సింహబలం వాటంతట అవే సమకూరతాయి. - థామస్ ఫుల్లర్.

❁ చీకట్లోనే నక్షత్రాలు కన్పించినట్లు కష్టాల్లో ఉన్నప్పుడే సత్యాలు గోచరమవుతాయి. -శంకరాచార్యులు.

❁ సంతృప్తి గల మనిషి ఎప్పుడూ పేదవాడు కాదు. -సోక్రటీస్.

### సిల్లీ న్యూస్

❁ మనుష్యుల నోట్లో ఉండే క్రిములు మనుష్యుల జనాభా కంటే ఎక్కువ.

❁ ఒక చదరపు అడుగు మానవ శరీరంలో సుమారు ఆరు పౌండ్ల మాంసం వుంటుంది.

❁ లియోనార్డో డావిన్సీకి డిస్ లెక్సియా ఉందేమో అనే అనుమానం ఉండేదట చాలామందికి. ఎందుకంటే ఆయన అప్పుడప్పుడు అక్షరాలు వెనకనుంచి ముందుకు (తికమకగా) రాసేవాడట.

❁ వైట్ హౌస్‌లో కత్తులు, ఫోర్క్స్, చెంచాలు కలిపి మొత్తం 13,092 ఉన్నాయి.

❁ రివాల్వర్ మెకానిజంపై మొదటిసారి పేటెంట్ తీసుకున్నది సామ్యూల్ కోల్డ్. అదీ 173 ఏళ్ల క్రితం.

### కృతజ్ఞతలు

మీరిస్తున్న ప్రోత్సాహం, గ్రీటింగ్స్ చూస్తుంటే హృదయం సంతోషిస్తుంది. ఆర్టికల్స్ ఐతే నన్ను ఉప్పొంగజేస్తాయి. కొందరు తమ గ్రీటింగ్స్‌ను చిత్తుకాగితాలవంటి వాటిపై కూడా రాసిస్తున్నారు. అయినా సరే, ప్రభువు మా 'లో' ఉంచిన 'తనప్రేమను' బట్టి వాటిని 'సంతోషంగా' స్వీకరిస్తూ ప్రచురించుటకు ఇష్టపడుతున్నాం. ఎందుకంటే అవి వ్రాయుటకు పూనుకొన్న మీ ప్రేమే దానిక్కారణమని మేం భావిస్తున్నాం. ప్రత్యేక సంచిక కోసం సహకరిస్తున్న వారందరికి మా కృతజ్ఞతలు తెలుపుతూ...

క్రీస్తునందు మీ సహోదరుడు -వై కనకరాజు

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాస్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి)

"ఆయన నరులను కన్నులార చూచుచున్నాడు తన కనుదృష్టి చేత ఆయన వారిని పరిశీలించుచున్నాడు" - (కీర్తన 11:40) - "మా రక్షణ కర్తవగు దేవా మా వైపు తిరుగుము. మా మీదనున్ననీ కోపము చాలించుము. ఎల్లకాలము మా మీద కోపగించెదవా? తరతరములు నీ కోపము సాగించెదవా? నీ ప్రజలు నీ యందు సంతోషించునట్లు నీవు మరల మమ్మును బ్రతికింపవా? యెహోవా నీ కృప మాకు కనుపరచుము. నీ రక్షణ మాకు దయచేయుము" - (కీర్తన 85:4-7).

**ఆపదలో సహాయము**

-"యెహోవా దూరముగా నుండకుము. నా బలమా త్వరపడి నాకు సహాయముచేయుము." - (కీర్తన 22:19). - "యెహోవా నేను, దీనుడను దరిద్రుడను చెవియొగ్గి నాకుత్తరమిమ్ము" - (కీర్తన 86:1). - "యెహోవా నేను, దీనుడను దరిద్రుడను చెవియొగ్గి నాకుత్తరమిమ్ము" - (కీర్తన 86:1) - "యెహోవా నా ఆత్మ క్షీణించుచున్నది త్వరగా నా కుత్తరమిమ్ము. నేను సమాధి లోనికి దిగు వారి వలె కాకుండునట్లు నీ ముఖము నాకు మరుగు చేయకుము." - (కీర్తన 143:7).

**పాపము వలన కలిగే వ్యాధి నుండి స్వస్థత**

-"యెహోవా నీ కోపము చేత నన్ను గద్దింపకుము. నీ ఉగ్రతతో నన్ను శిక్షింపకుము. యెహోవా నేను కృశించియున్నాను. నన్ను కరుణించుము. యెహోవా నా యెముకలు అదరుచున్నవి. నన్ను బాగుచేయుము. యెహోవా ఎంతవరకు కరుణింపకయుందువు." - (కీర్తన 6:1-3). - "యెహోవా కోపోద్రేకము చేత నన్ను గద్దింపకుము. నీ ఉగ్రత చేత నన్ను శిక్షింపకుము. నీ బాణములు నాలో గట్టిగా నాటియున్నవి. నీ చెయ్యి నా మీద భారముగా ఉన్నది. నీ కోపాగ్నివలన ఆరోగ్యము నా శరీరమును విడిచిపోయెను. నా పాపమును బట్టి నా యెముకలలో స్వస్థత లేదు." - (కీర్తన 38:1-3).

**వ్యాపారములో విజయము పరీక్షలు...**

యబ్బేజు ఇశ్రాయేలీయుల దేవునితో ఈ విధంగా మొర్రపెట్టెను. -"నీవు నన్ను నిశ్చయముగా ఆశీర్వదించి నా సరిహద్దును విశాలపరచి నీ చెయ్యి నాకు తోడుగా నుండ దయచేసి నాకు కీడు రాకుండా దానిలో నుండి నన్ను తప్పించుము అని ప్రార్థన చేయగా దేవుడు అతడు మనవి చేసిన దానిని అతనికి దయచేసెను." - (1 దినవృ 4:10) - "యెహోవా దయచేసి నన్ను రక్షించుము యెహోవా దయచేసి అభివృద్ధిని కలిగించుము" - (కీర్తన 118:25). -"నీ సేవకులకు నీ కార్యము కనుపరచుము. మా దేవుడైన యెహోవా ప్రసన్నత మా మీద ఉండును గాక. మా చేతి పనిని మాకు స్థిరపరచుము." - (కీర్తన 90:16,17) -"యెహోవా చెవియొగ్గి నీ దాసుడనైన నా మొర్రను నీ నామమును భయభక్తులతో ఘనపరచుటయందు ఆనందించు నీ దాసులు మొఱ్ఱను ఆలకించి, ఈ దినమందు నీ దాసుని ఆలోచన సఫలపరచి ఈ మనుష్యుడు నా యందు దయచూపునట్లు అనుగ్రహించుమని నిన్ను బతిమాలు కొనుచున్నాను." - (నెహెమ్యా 1:11). -"పట్టణ ప్రాకారమునకును మందిరమునకు సంబంధించిన కోటగుమ్మములకును నేను ప్రవేశింపబోవు ఇంటికినీ దూలములు ప్రానులు ఇచ్చునట్లుగా రాజుగారి అడవులను కాయు ఆసాపునకు ఒక తాకీదును ఇయ్యుడని అడిగితిని. అలాగు నాకు తోడుగా ఉండి నాకు కృప చూపుచున్న నా దేవుని కరుణా హస్తము కొలది రాజు నా మనవి ఆలకించెను." (నెహెమ్యా 2:8).

వృద్ధాప్యములో సహాయము

-"వృద్ధాప్యమందు నన్ను విడనాడకుము. నా బలము క్షీణించునప్పుడు నన్ను విడువకుము" - (కీర్తన 71:9) -"దేవా బాల్యము నుండి నాకు బోధించుచు వచ్చితివి. ఇంతవరకు నీ ఆశ్చర్యకార్యములు నేను తెలుపుచునే వచ్చితిని" - (కీర్తన 71:17) -"దేవా వచ్చు తరమునకు నీ బాహుబలమును గూర్చియు పుట్టబోవు వారి కందరికీ నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనై యుండువరకు నన్ను విడువకుము" - (కీర్తన 71:18). నీవు దేవునితో సరియైన సంబంధం కలిగి ఉంటే ఆయన ఏది అడిగినా ఇస్తాడు. ఒక స్త్రీ తన జుట్టు పొడుగ్గా పెరగడానికి నేను దేవుని అడుగ వచ్చా అని నన్నడిగింది. నేను, అమ్మా! దేవుడు ఆయన మహిమార్థమై జుట్టు ఇచ్చాడు. నిస్సంకోచంగా పొడుగు జుట్టు కొరకు అడగమని చెప్పాను. ఆమె అలాగే అడిగింది. దేవుడు ఆ మనవిని విన్నాడు. అయ్యా! నేను అందంగా కనపడాలని దేవుని అడగనా? అని మరో స్త్రీ నన్నడిగింది. ఆమె ప్రార్థన విన్న దేవుడు ఆమె ముఖము మీద ఉన్న మొటిమలను తీసివేసినాడు. ఇప్పుడామె ఆకర్షణీయంగా ఉంది. సైన్సు, ఆర్ట్సు, సహజంగా తెలిసినదానికాన్న తెలివితేటలు కోసమై ప్రార్థించినవారికి ఎక్కువగా అర్థం కావటం నేనెరుగుదును. ఈ చిట్టాకు అంతము లేదు. మహిమ గల రాజు ఎదుట ఉన్నావు. సాధారణమైన దైనా, అసాధారణమైన దేనినైన అడుగు. ఆయన దేనిని కాదనడు. అసాధ్యమేలేదు సర్వశక్తిమంతుడాయన. ఆయన పరిశుద్ధ నామానికి మహిమ!



పాస్టర్ జెకర్యాస్ టానీ ఫోమమ్
14-03-2009న ప్రభువునందు నిద్రించిరి

(ఇంకావుంది)


## ఆరాధన నాయకులు-నాయకుల ప్రత్యేక మూడు దినముల శక్తివంతమైన సదస్సు

**Bro. Kripal Mohan Muppena** Song of Hope Ministries ఆధ్వర్యంలో జరగనున్న

# Bridge Conference

- ➤ Leadership Training
- ➤ Worship Leading
- ➤ Advanced Music Skills
- ➤ Workshops on All Music Instruments
- ➤ Song Writing, Film Making
- ➤ Sound Engneering

Reg. Fee 1000/- Last Day of Reg. Before 15 of July

వాయిద్యాలలో మరింత ప్రావీణ్యత కొరకు స్కిల్స్ నేర్పబడును

*Speakers*

Bro.Kripal Mohan — Past. Damy Modi
Past. John Praveen — Bro. Jubal Mohan

Contact : Phone No. 9247318555, 9866472642

*Date:* sept. 9th -11th 2009.

*Venue :* OM India, jeedimetla, secunderabad

*Registration fee will include....*

- ➤ Stay for 3 days at OM India Sec-bad
- ➤ Breakfast, Lunch And Dinner
- ➤ Workshops & Teaching Material



## క్రైస్తవనాడు చందాదారులకు...!

మీ అమ్మాయి, అబ్బాయిల వివాహ ప్రకటనలు,
పెళ్లి రోజు, పుట్టిన రోజుల శుభాకాంక్షలు,
ప్రభువునందు నిద్రించిన వారి జ్ఞాపకార్థ రోజు
తదితర ప్రకటనలన్నీ .....

ఉచితం!

చందాదారులు కానివారికి...!
ఒక ప్రకటన కేవలం 50/- మాత్రమే
(30 x 45 ఎమ్.ఎమ్.సైజ్‌లో.... )

గమనిక : మోసగాళ్లున్నారు జాగ్రత్త! క్రైస్తవనాడు వారమని మీ దగ్గరకు ఎవరొచ్చి చందాలు కట్టమన్నా ఐడెంటిటీ కార్డు చూపమనండి. తగు రసీదు అడగండి. క్రింది నెంబర్లలో దేనికైనా ఫోన్ చేయండి, అలా మనం కూడి మోసగాళ్లను అరికట్టొచ్చు! సెల్ : 9490266640, 9346960601, 9292006116.



యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

# SAHITHI CERAMICS

ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16


Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

# చాకిరేవు


– ఎడిటర్

ప్రియులారా! యేసుక్రీస్తు దగ్గర, లేక యేసుక్రీస్తునందు మనముంటే.... మన ప్రతి అవుసరం దేవుడు తీరుస్తారు. మనల్ని, మన కుటుంబాల్ని ఆయనే సర్వవేళలా పరిరక్షించును. మన బ్రతుకుల్ని ఉన్నతంగా నడుపుతారు. యేసు దగ్గర ఉన్నవారైన శిష్యులు, మరియు అప్పటి జనాంగము అనేకమేలులు పొందారని బైబిల్లో చదువుతున్నాం. వారు అనేక విధాల దీవింపబడ్డారు. ఒకరకంగా చూస్తే ఆనాడు యేసుని వెంబడించినవారే గాక ఆయన యొద్దకొచ్చిన వారందరు ఆశీర్వదింపబడిన వారేనని గ్రహించవచ్చు. ఆయన మార్గాన్ని అనుసరించిన వారు పరలోకపు ఆశీర్వాదాలతోనూ, ఆయన యొద్దకు వచ్చి భౌతిక కోర్కెలు కోరినవారు భౌతిక పరమైన అవుసరాలను తీర్చుకొన్నవారుగాను కనబడ్డారు. భౌతికపరమైన సమస్యతీరగానే అదే ఆశీర్వాదమని కొందరు తలంచవచ్చు. ఆ సమయానికి వారికలా అన్పించుట సహజమే. మరి నేటి దినాల్లో యేసుని లోపాయికారిగా నమ్మిన వారి సంగతి అలా ఉంచితే, బహిరంగంగా బాప్తిస్మం పొందిన వారెలా ఉన్నారన్నదే ప్రశ్న ! క్రైస్తవులంగా పిలవబడుతున్న మనలో ఎవరి మనస్సాక్షికి వారే జవాబుదారు. జాగ్రత్త సుమండీ! తమ మనసాక్షిచే గద్దించబడుచున్నను ఎందరో లేఖనాలను అతి క్రమిస్తున్నారు. బైబిల్లో లేనివెన్నో బోధిస్తూ కేవలం కడుపుకు మాత్రమే దానులుగా బ్రతుకుతున్నారనిపిస్తుంది. ఆనాడు యేసు యొద్దకొచ్చి భౌతికావసరాలను తీర్చుకొని వెళ్ళిపోయిన వారి కోవలో నేడూ ఎందరో మనకు కన్పడతారు. అట్టివారెంత సేపూ యేసుక్రీస్తుని ప్రార్థించుట కేవలం ''భౌతికావసరాలకోసమే''. అవి తీరితే మరో అవుసరం గుర్తొస్తుంది. అదీ తీరితే ఇంకోటి. ఇలా వీరు భూమిపై జీవించినంతకాలం తమ భౌతికావసరాలను తీర్చమనే కోరుతారనుటలో సందేహం లేదు. అటువంటి వారిలో మీరున్నారేమో? అలా ఉండుట తప్పా కాదా అని మీమాంశ మీకక్కర్లేదు. క్రైస్తవులైనవారెవరికి అది తగదు సుమా! ఈ జీవితకాలమంతా అనేక కోరికలతో బ్రతికేస్తే, మనకోసం సిద్ధపరచబడిన ''పరలోకం'' ఎవరికోసం? ఒకసారి ఆలోచించండి.

ఆలోచిస్తే పరలోకం మన కోసమేనని గ్రహించగలం. మనవలే పరలోకం పొందుటకెందరో లోకంలో ఉన్నారు. వారికి మార్గం చూపేదెవరు?



# మన ప్రయాణం పరలోకం వైపు



నరకం వైపు కారాదు

ఆలోచించాలి. అందరూ రక్షించబడాలన్నదే తండ్రియైన దేవుని చిత్తం. పరలోకమార్గమైన ప్రభువు నెరిగిన మనమే మౌనంగా ఉంటే ఎలా? మనద్వారా అనేకులు, వారి ద్వారా అందరూ తన చెంతకు రావాలన్న దేవుని చిత్తాన్ని ఎరగాలి. ఆ చిత్తాన్ని మన బ్రతుకుకాలంలో నెరవేర్చాలి. పరలోక మార్గమైన క్రీస్తు నెరుగుటయే పరలోకాన్ని చేరుట. మనము మన కుటుంబీకులు క్రీస్తునెంతవరకు ఎరుగుతున్నామని ఎల్లప్పుడు పరీక్షించుకోవాలి. వాక్యమైన యేసుక్రీస్తుని ఎంతగా మన హృదయాల్లో నింపుకొంటే ఆ మార్గంలో అంతగా ముందుకు సాగినట్లే. అలా లేని జీవితాలు లోకంలో ఘనంగా కన్పడినను పరలోకపు పరీక్షలో ఫెయిల్ కాక తప్పదని జాగ్రత్త కలిగి ఉండాలి. ఈ లోకంలో ఉన్నప్పుడు నాటి క్రీస్తు శిష్యులు యేసుని తమ హృదయాల్లోను, జీవితాల్లోను నింపుకొని లోకానికి కనబర్చారు. కాబట్టే వారు నాటి నుండి నేటి వరకు ఘనులై మనబోటి వారికి మార్గదర్శులైనారు. లోకం ఉన్నంత వరకూ లేక క్రీస్తు మరలా వచ్చే వరకూ వారు ఘనులే. అప్పటి వరకూ వారు కీర్తించబడుతునే ఉంటారు. ఒకరకంగా చూస్తే.... వారి పేర్లు ఉచ్చరించకుండా మన ప్రభువైన యేసుక్రీస్తును ప్రకటించుట ఎవరికైనా సాధ్యమా. యేసు వారికిచ్చిన ఈ మహిమ ఎంతటి గొప్పదో గ్రహించిన వారికే అర్థమవుతుంది. అట్టి మహిమను మనకూ ఇచ్చుటకు దేవుడు సిద్ధమే. మనం సిద్ధపడుతున్నామా లేదా అన్నదే ప్రశ్న! వాక్యం నిత్యం ఎరుగుతూ మన బ్రతుకుల్లో అన్వర్తించుకొనుటకు ప్రయత్నిస్తుంటే ఆయనే మనకు సహాయకులై తగు సహాయం దయచేయగల కృపామయుడు. అట్టి కృపను విస్తరించుకొంటూ మన జీవితాల్ని దేవుని యందలి ''భయభక్తులతో'' గడుపుదాం. దేవునికిష్టులమై ఆయన బిడ్డలంగా పరలోకపౌరసత్వం పొందుదాం. దేవుని వారసత్వం పొందేవారిగా అనేకులను నడిపేందుకు ''మనవంతుగా'' శ్రమిద్దాం. తద్వారా వారందరూ పరలోక పౌరసత్వం పొందేట్లు చేయుట కిష్టపడదాం. మన ప్రభువైన యేసుక్రీస్తు మన కప్పగించిన పనిని మనం నమ్మకంగాచేద్దాం. దేవుని అభిష్టాన్ని నెరవేరుస్తూ పరలోకపు ఆశీర్వాదాలు పొంది ఆ మార్గాన పయణిద్దాం. అట్టి వారందరూ మా మార్గం పరలోకం వైపు నరకంవైపు కాదని తమ బ్రతుకుల్ని లోకస్థులకు ప్రస్ఫుటంగా కన్పరచగలరు.

క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ ఎం. మోహనరావు గారు సంపూర్ణ రాత్రి ప్రార్థనను గూర్చి ఏర్పాటు చేసిన గెట్ టుగెదర్‌లో చెప్పిన కొన్ని మాటలనుండి ఉద్భవించిన

# ప్రార్థన దేవుడెందుకు వినరు?!

క్రైస్తవనాడు ప్రత్యేక సంచికలో.... మన ఆధ్యాత్మిక మేలుల కోసం

"క్రైస్తవనాడు" మీకు రెగ్యులర్‌గా రావట్లేదా!? అయితే వెంటనే మాకు తెలియజేయండి

మీరింకా చందాలు కట్టలేదా? వెంటనే పంపి సహకరించండి

చందాలు కట్టిన వారికే క్రమంగా పంపబడుతుంది, పాఠకులిది గమనించాలి.

క్రైస్తవనాడు 4వ సంవత్సర ప్రత్యేక సంచిక మనందరికి ఆధ్యాత్మిక మేలులు కల్గించు రచనలతో రావాలని ప్రార్థించుడి!

-ఎడిటర్

విశాఖలో... ప్రతి నెల ఆఖరి శనివారం

రెవ. డా. పి.జె. స్టీఫెన్‌పాల్ గారి ప్రసంగాలు!



కళాభారతి ఆడిటోరియం, మద్దిలపాలెం

సా॥ 6 గం॥ల నుండి

అందరూ ఆహ్వానితులే...

సంపూర్ణ రాత్రి ప్రార్థన

ప్రతి నెల 2వ మంగళవారం రాత్రి మున్సిపల్ కళ్యాణమండపం, మల్కాపురం (మెయిన్‌రోడ్ ప్రక్కన) సంపూర్ణ రాత్రి ప్రార్థన జరిపించబడును. కావున కాపరులారా! మీ సంఘములతో తరలిరండి.

వివరములకు: 94403 70891, 98498 60994



ప్రేమతో ఆహ్వానించువారు
పాస్టర్ యం. మోహనరావు
డైరెక్టర్- క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీస్
మరియు స్థానిక సంఘముల సహకారంతో....

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- ఏకకణజీవుల గురించి తెలిపే శాస్త్రం 'ప్రోటోజువాలజి'
- సీలెంటరేట్ పదాన్ని ల్యూకార్ట్ ప్రతిపాదించారు
- భారతదేశంలో పివిల్ సర్వీసులు ఆరంభించినవారు కారన్‌వాలీస్
- అణువులోని రెండు పరమాణుల మధ్య ఉండే ఆకర్షణ బలం 'రసాయన బంధం'
- అంతరశక్తిలోని ఎలక్ట్రాన్లను కోర్ ఎలక్ట్రాన్లు అంటారు.
- విరుద్ధ ఆవేశాలు గల రెండు అయానులు మధ్య ఉండే విద్యుత్ ఆకర్షణ బలం 'ఆయానిక బంధం'
- ఎలక్ట్రోఫైల్ అంటే లూయిస్ ఆమ్లం
- న్యూక్లియో ఫైల్ అంటే లూయిస్ క్షారం
- భూకంపాన్ని సిస్మోగ్రాఫ్ తో కొలుస్తారు.
- జీవుల మధ్య కనిపించే వివిధ బేధాలను వైవిధ్యాలు అని అంటారు
- జన్యు శాస్త్ర పితామహుడు గ్రిగర్ జాన్ మెండెల్
- జన్యువులు క్రోమోజోములపైన అమరి ఉంటాయి.
- మెండెల్ తన ప్రయోగాలను పైసమ్ సటైవమ్ (తీపి బఠాణి మొక్కలు) పై నిర్వహించారు.
- మెండెల్ తన ప్రయోగాలను 1866వ సంవత్సరంలో ప్రకటించాడు.
- మెండెల్ సూత్రాలనే తిరిగి కనుగొన్న శాస్త్రవేత్త డీవ్రిస్, షెర్‌మార్, కారెన్స్‌లు (1900లో)
- అలీనతా సూత్రానికి గల మరో పేరు శుద్ధబీజకణ సూత్రం

### చరిత్ర

- సింధూ నాగరికత త్రవ్వకాలలో నాట్యకత్తె కంచు విగ్రహం 'మొహంజదారో' బయటపడింది
- మగధను పాలించిన తొలి రాజవంశం 'బృహద్రధ వంశం'
- రాష్ట్రకూట రాజ్య స్థాపకుడు 'దంతిదుర్గుడు'
- మంగోలుల నాయకుడు 'చెంఘీజ్‌ఖాన్' దండయాత్ర సమయంలో ఢిల్లీ సుల్తాన్ 'ఇల్‌టూట్‌మిష్'
- బక్సార్ యుద్ధం '1764'లో జరిగింది.
- బిస్మార్క్ ప్రష్యా ప్రధానమంత్రి.
- వాటర్లూ యుద్ధము జరిగిన సంవత్సరం '1815'
- 'ఆఫ్రికా' ఖండం చీకటి ఖండంగా పిలవబడుతుంది
- ఇండోనేషియాను వలస రాజ్యంగా చేసుకున్న వారు 'డచ్చివారు'
- జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ దేశాలు కుదుర్చుకున్న ఒప్పందం 'త్రైపాక్షిక కూటమి'
- మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ రాజు విలియం-11
- అమెరికాలో 'న్యూడీల్' విధానాన్ని ప్రవేశపెట్టినది 'రూజ్వెల్ట్'
- ఫాసిస్ట్ పార్టీని స్థాపించినవారు 'ముస్సోలిని'
- సూయజ్ కాలువను జాతీయం చేసినది 'నాజర్'
- సిమ్లా సమావేశం ఏర్పాటు చేసింది 'లార్డ్ వేవెల్'

### జి.కె.

- 1510లో పాకెట్ వాచ్‌ని కనిపెట్టారు. అది కనిపెట్టింది పీటర్ హెన్‌లెయిన్. వచ్చే ఎడాది దానికి 500వ జన్మదినమన్న మాట.
- 'వాక్‌మాన్' అనే పదాన్ని ఇంగ్లీష్ డిక్షనరీలో 1986లో చేర్చారు.
- టెలిఫోన్‌లో రెండువందల విడిభాగాలుంటాయి.
- డబ్బాపాలు తాగిన పిల్లల కంటే తల్లి పాలు తాగిన వారి ఐక్యూ ఏడుశాతం ఎక్కువగా ఉంటుంది.
- ఒకప్పుడు డూ డూ జాతి పక్షులు ఉండేవి. ఇప్పుడవి లేవు. చివరి డూడూ పక్షి 1681లోనే చనిపోయింది.
- నికోటిన్ అధికంగా ఉండే సిగరెట్లు మార్ల్‌బొరో. వీటిని న్యూయార్క్‌లోనే ఎక్కువగా వాడతారు. మిగతా చోట్ల తయారైన సిగరెట్లలో నికోటిన్ తక్కువ మోతాదులో ఉంటుంది.
- 'పాప్ ఐకాన్' ఎల్విస్ ప్రెస్లీ చివరి కోరికగా నాలుగు కప్పుల ఐస్‌క్రీం, ఆరు చాక్లెట్ చిప్స్ తిని మరణించారట.
- విన్సెంట్ వాన్ గో అనే చిత్రకారుడు తన జీవితకాలంలో వేసిన వాటిలో ఒకే ఒక చిత్రం అమ్ముడు పోయింది.
- ప్రపంచంలో మొట్టమొదటి బిలియనీరు ఆయిల్ టైకూన్ డా. జాన్ రాక్‌ఫెల్లర్.
- సంవత్సరానికి 96 బిలియన్ పౌండ్ల ఆహారం అమెరికాలో వృథా అయిపోతుంది.
- 2003లో ఆలుగడ్డలపై జరిపిన పరిశోధన కోసం అమెరికా ప్రభుత్వం 20 లక్షల డాలర్లు ఖర్చుపెట్టింది.


బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే....

ధుర్భోధకులకు చెక్ పెట్టే...?!

# "దేవుని జ్ఞానము చెప్పినదేమనగా"

## ఉపవాసం

ప్రభువునందు ప్రియులకు! మన ప్రభువైన యేసుక్రీస్తు బ్రతుకుకాలంలో ఆయనెలా బోధించింది లేఖనాలను చదువుతూ ధ్యానిస్తుంటే అవగాహనవుతుంది. అవన్నీ నేడు జరుగుతున్న బోధనలు, వాటికి కేటాయించిన సమయాలనుబట్టి బేరీజు వేసి చూస్తే మనకాశ్చర్యం కల్గించకమానదు. యేసు బోధలు, బోధకై వాడిన సమయాలు ప్రదేశాలు నేడు మనకన్నులకు ఆశ్చర్యం కల్గిస్తాయి. మన ప్రాంతమే తీసుకోండి! ఇక్కెడెందరో బోధకులున్నారు. సంఘకాపర్లంటూ కొందరు కనబడ్తుంటారు. సువార్తికులమంటూ మరి కొందరు, ప్రార్థనా వరులు, ప్రార్ధనాయోధులంటూ ఇంకొందరు ఇలా అనేక రకాల సేవకులు? కనబడ్తుంటారు. వీరంతా నిజంగా సేవకులేనా? అని ఆలోచిస్తే మరిన్ని వింత వింత విషయాలు వీరి విషయాల్లో లేఖానలు బయల్పరుస్తుంటారు. లేఖనాలయందు కన్పడే సేవకు, వీరి సేవకు పొంతనే కుదరనట్లు అనేక సేవకుల విషయంలో రుజువౌతుంది. ఆదివారం సేవంటూ ఆ రోజు దొంగిలించకూడదని విశ్వాసుల్ని భయపెట్టి భ్రమపర్చువారెందరో! అటువంటి వారి కుటుంబీకుల్లో కొందరు ఆదివారాల్లో సంఘం అనే కట్టడంలో మచ్చుకైనా కానరారు. ఇది గొప్ప చోద్యంగా చూసే వారికి కన్పడుతుంది. వీరి కుటుంబస్థులకో నీతి, సంఘంలోనున్న విశ్వాసుల కుటుంబాలకో నీతి. ఇంకొందరు ఆరాధన శనివారమంటారు. వీరిదో సిద్దాంతం. సిద్దాంతాలకేం కొదువ లేదులెండి. బుర్రకో సిద్దాంతం. ఎవడి బుర్రలో ఏది పుడితే అదే రాబోయే రోజుల్లో ఒక సిద్దాంతమై కూర్చుంటుంది! సంఘాన్ని ఏలుతుంది. డబ్బున్న విదేశీయులేం చేస్తే అదే వీరికి శిరోధార్యం. లేఖనాలు ఆలాగున్నవా లేవా అని పరీక్షించుటకే అట్టివారికి మనసొప్పదు. ఎందుకనగా మనసు లేఖనాన్ని గౌరవించాలంటుంది. అలా గౌరవిస్తే విదేశీయులు డబ్బివ్వరు. అందువల్ల వారు చెప్పిందే వీరికి లేఖనం. వారేమి మప్పితే అదే వీరికి బైబిలు. వీరికి బైబిలుతో పనే ఉండదు. బైబిలు వీరికి కేవలం అలంకార ప్రాయం మాత్రమే.



***ఉపవాసం:*** ఇక్కడొక వింతైన విషయం మీతో పంచుకోవాలనుకుంటున్నాను. అదెంత వింతంటే చదివిన తర్వాత ఔరా! అన్పించకమానదు. అత్యధిక శాతం వారు ఈ విషయంలో లేఖనాలను అతిక్రమించువారే! ఆదివారం ఆరాధన, శనివారం ఆరాధనలనుగూర్చి మీరు ఎరిగిందే. ఇక శుక్రవారం వంతు. అది బిల్డింగైనా, పెంకుటిల్లైనా, పాకైనా, మరేదైనా అవచ్చు అది సంఘం పేరున పిలువబడే ఓ కట్టడం! దాని ముందోబోర్డు ఉంటుంది. అక్కడ ఆరాధనా సమయాలు వ్రాయబడి ఉంటాయి. "శుక్రవారం -ఉపవాసప్రార్థన అని ఉంటుంది. మీరూ చూసే ఉంటారులెండి! ఇక్కడే లేఖనాన్ని అతిక్రమించుట స్పష్టంగా "కనబడుతుంది" బోర్డులో శుక్రవారం ఉపవాసప్రార్థన అని అందరికీ అనగా వచ్చినవారికి, అటుగా వేళ్ళేవారికి స్పష్టంగా కన్పడుతుంది. ఇదెంతో ఘోరమైన లేఖనాతిక్రమం! కాదంటారా? అయితే ప్రభువైన యేసుక్రీస్తు స్వయాన పల్కిన మాటగా వ్రాయబడిన వచనాన్ని చదవండి.....

**★..... ఉపవాసము చేయుచున్నట్లు మనుష్యులకు కనబడవలెనని కాక రహస్యమందున్న నీ తండ్రికే కనబడవలెనని, నీవు ఉపవాసము చేయునప్పుడు నీ తల అంటుకొని నీ ముఖము కడుగుకొనుము. "అప్పుడు" రహస్యమందు చూచుచున్న నీ తండ్రి నీకు " ప్రతి ఫలమిచ్చును".**

పై లేఖనం ఎంత స్పష్టంగా ఉందో చూసారు. ఉపవాసం చేయునప్పుడు మనుష్యులకు కనబడకూడదని అంటే తెలియకూడదని దేవుని ఉద్దేశం. మరి సంఘం ముందు, మీటింగుల పేర్లముందు, ప్రార్ధనలముందు ఉపవాసమని లోకానికి తెలిసేట్లు బోర్డులు, బేనర్లు తగిలించుట ఎంతవరకు న్యాయం. లేఖనాలను గుడ్డిగా అతిక్రమించు వీరే ఇంకొకరికి ఎలా బోధించగలరు అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న. గుడ్డివాడు గుడ్డివానికి త్రోవ చూపితే ఇద్దరూ గుంటలో (నరకంలో) పడుదురని దేవుని తీర్పు. ప్రియ సహోదర సహోదరీలూ మీ కాపరెలా ఉన్నాడు? లేఖనాన్ని గౌరవించి సరిచేసుకొనే తగ్గింపు స్వభావమున్నవాడేనా లేక వీరు నాకు చెప్పేదేంటి అన్న అహంభావంతో లేఖనాన్ని అతిక్రమించుటకు తెగిస్తాడా? ఆలోచించుకోండి. దేవుని లేఖనాలను అవగాహన చేసుకుంటూ తన్ను తాను దేవుని ఎదుట తగ్గించుకొంటూ సరిచేసుకొనుటకు ఇష్టపడువారే వర్ధిల్లుదురు. అట్టివారికి దేవుడే సహాయకులు. ఇంతవరకూ ఇలా చేసాం. ఇప్పుడు మార్చుకొంటే సంఘం ఎదుట చిన్నబోతాం. అనుకుని అహంభావం ప్రదర్శించువారు నాశనపాత్రులగుదరని గ్రహించుకోవాలి. ఒకప్పుడు తెలియక చేసాం క్షమించబడితిమి, ఇప్పుడు తెలిసింది కాబట్టి సరిచేసుకొంటాం అనుకొని ముందుకు సాగువారే దేవునిలో బహుబలంగా ఎదిగి కడవరకూ ఆ ఎదుగుదలను కనబర్చగలరు. కాపర్లకో విన్నపం! నేనేదో మిమ్మల్ని తప్పుపట్టి నా అధిక్యతను కనబర్చుకోవాలనుకోవట్లేదు. కాబట్టి లేఖనాలను మీరే అతిక్రమిస్తుంటే మీ వద్ద వింటూ దేవునిలో ఎదుగుట విశ్వాసులకెలా సాధ్యం? ఆలోచించండి. దేవునిలో ఎదుగుట అంటే లేఖనాల్లో ఎదుగుటయేనని మీకు నేను ప్రత్యేకించి చెప్పక్కర్లేదనుకుంటాను. అందునుబట్టి లేఖనాలను ఎరుగకయే మీరు పొరబడుచున్నారని మన ప్రభువైన యేసు పలికిన మాటను మీరు మరోసారి గుర్తుచేసుకోవాలని తెలియజేస్తున్నాను. లేఖనాలను ఎరుగకపోతే పొరబాటు పడతామని, అందువల్ల ఒకదాన్ని మరోలా గ్రహించి తప్పు త్రోవకు మరలిపోతామని, మనమలా అవరాదనే ఆ మాటను దేవుడు తన గ్రంథంలో వ్రాయించారని గ్రహించుట అత్యుత్తమం! ఏ మంటారు.

*- వైకెయార్*

*గమనిక : ఈ శీర్షికలో ఇవ్వబడుతున్న ప్రతి విధమైన వివరణపై సందేహాలున్నా, ప్రశ్నలున్నా మాకు వ్రాయండి. తప్పక ప్రచురిస్తాం. తగు జవాబు ఇదే చోట మరింతగా సత్యము అందరూ ఎరిగి బలపడేందుకు ఇస్తాం. మా కొరకు ప్రార్థన చేయుడి.*




**వధువు కావలెను**

**బ్రాహ్మణ కులమునుండి క్రైస్తవునిగా మారి విశాఖపట్నంలో 60 లక్షల ఆస్తిపరుడై వ్యాపారములో నెలకు 40 నుండి 60 వేలు పంపాదించుకొనుచున్న 31 సం॥ల అందమైన యువకునికి తగిన యోగ్యతలు గల వధువు కావలెను**

**సంప్రదించండి : 94 401 201 94**

క్రీస్తు కొరకు నిందాస్పదులమై కోర్టులకు వెల్లినా, శిక్షాపాత్రులమైనా సహేతుకమేనన్నది బైబిలును బట్టి నిర్వివాదాంశం.

*ఈ లిస్టులో మీరుండకూడదని మా అభ్యర్థన !*

## *కోర్టు గొడవల్లో......*

క్రైస్తవ ప్రముఖులైన ఆచార్య ఆర్.ఆర్.కె. మూర్తి ప్రముఖ క్రైస్తవ టి.వి. ఛానల్‌లో ప్రసంగిస్తూ....క్రైస్తవులు లౌకిక విషయాల్లో కోర్టుల్లో కనబడ్తున్నారు. ఇది సిగ్గుపడాల్సిన విషయమన్నారు. దానికి కొరింథి పత్రికలో లేఖనాన్ని వివరించారు. కోర్టుకెలితే వ్యాజ్యంలో గెలిచినా దేవుని లేఖనాన్ని ఓడించినట్లే గుర్తుంచుకోండన్నారు.

**ప్రశ్న:** ఇక్కడేం చేస్తున్నారు.

**జవాబు:** పరిచర్య!

**ప్రశ్న:** అంటే?

**జవాబు:** పరిచర్య !!

మళ్లీ అదే జవాబు

మినిస్ట్రీ అధిపతుల యొద్దే ఎల్లప్పుడుంటున్న వారినెవరినైనా ప్రశ్నిస్తే అనేక చోట్ల జవాబులిలాగే వస్తుంటాయి! ప్రశ్నించిన వారిని అనేక సంశయాల్లో పడేస్తాయవి. ఆయా ప్రశ్నలకు సమాధానమిచ్చేది అలాగేనా? కాకపోతే మరెలా చెప్పాలి.

*వివరణ ప్రత్యేక సంచికలో....*

**లోకోక్తులు**

- ప్రతిభ అనేది ఉప్పుకంటే ఎక్కువ సమర్థవంతంగా పనిచేస్తుంది. కఠోర శ్రమ ద్వారా విజయం సాధించిన వారి నుంచి ప్రతిభావంతులైన వారిని ఇది వేరు పరుస్తుంది.
- నాకు తెలిసిందల్లా కేవలం నా అజ్ఞానం మాత్రమే. నాకేమి తేలియదన్నది నాకు బాగా తెలుసు -సోక్రటీస్
- ధనికులంటే తక్కువగా, జాగ్రత్తగా ఖర్చుపెట్టేవారు -ఫ్రాన్సిస్ మూరే
- విజేతలు విభిన్న పనుల్ని చెయ్యరు. వారి పనుల్ని విభిన్నంగా చేస్తారు -షివ్‌ఖేరా

పోటాపోటీగా జరిగిన....!!

## ఉత్తరాంధ్ర బాప్టిస్టు సంఘముల సమావేశము & 106వ నార్తరన్ అసోసియేషన్ ఆఫ్ సి.బి.సి.ఎన్.సి. సర్వజనీన మహా సభ

సంపూర్ణ వివరాలు వచ్చే ప్రత్యేక సంచికలో......

# మా హృదయపూర్వక కృతజ్ఞతలు

మాకు సహకరిస్తు
మమ్మల్ని అభిమానిస్తున్న
పద్మపూజిత ఫైనాన్స్
అధినేత
గౌ॥ శ్రీ **రాజు** గార్కి

తమ పరిచర్య వివరాలిచ్చి సహకరిస్తూ మమ్మల్ని బలపరుస్తున్న
గౌ॥ శ్రీ **టి.డి.యస్. కుమార్** గార్కి
అధ్యక్షులు, ఆంధ్ర సెంటినరీ బాప్టిస్టు చర్చి, యలమంచిలి
(మునుపటి సంచికలో వీరి పేరు ముందర రెవ. అని సాంకేతిక కారణాలవల్ల పొరబాటున వచ్చింది, గమనించగలరు.)

&

సీనియర్ పాస్టర్ **బి.జె.వి.ప్రసాద్** గారు మరియు
రెవ.డా.**బి. డేవిడ్ కిరణ్ కుమార్** గార్లకు

## తులసి ఆకుతో జలుబు మాయం!

తరచుగా విసిగించే జలుబుకు తులసి మంచి విరుగుడు. రోజూ ఉదయాన్నే ఓ గ్లాసుడు వేడినీళ్లలో నాలుగు తులసి ఆకులు వేసుకుని చెంచా తేనెకలిపి పరగడుపున లేదంటే మధ్యాహ్నం తీసుకునే టీలో నాలుగైదు తులసి ఆకులు వేయండి. టీ సువాసన మారడమే కాదు... పడిశెం పట్టదు. చాలామంది రసంలోనూ నాలుగు తులసి ఆకులను చేరుస్తారు. మొత్తం మీద ఏదో ఒకరకంగా తులసి సుగుణాలను మీ శరీరానికి అందించగలిగితే చిన్నచిన్న అనారోగ్య చికాకులు కాస్త తగ్గుతాయి.

## వధువు కావలెను

క్రైస్తవ విశ్వాసంలో బలపడుతున్న ఛామనచాయ పద్మశాలి అబ్బాయికి క్రైస్తవ లేక విశ్వాసమార్గానికి కొత్తగా వచ్చిన వారైనా పర్వాలేదు.
గాజువాక (విశాఖ)లో రెండంతస్తుల సొంతిల్లు.
ఆసక్తి గలవారు సంప్రదించగలరు: 9849724094, 9966816731

## అద్దెకుంటున్న ఇల్లు సొంతం?

అద్దె ఇండ్లలో ఉంటూ వాటి యజమానులు కోరినప్పుడు ఖాళీ చేయక కోర్టుల్లో వ్యాజ్యాలు నడుపుతూన్న వారు కలరని తెలుస్తోంది. ఇదెంత మాత్రము క్రైస్తవులకు తగదని, అట్టివారిని క్రైస్తవులనలేమని సేవాతత్పరులైన క్రైస్తవులెందరో తమ అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. మీరు ఆ కోవలో ఉన్నారేమో సరిచూసుకోండి. ఉంటే సరిచేసుకోండి. క్రీస్తు ప్రేమను లోకానికి చాటండి.

★ నీ పొరుగు వాని ఇల్లు ఆశింపకూడదు. -ఎడిటర్

★ మనుష్యులను సంతోషపెట్టువారముకాక మన హృదయములను పరీక్షించు దేవునినే సంతోషపెట్టువారమై బోధించుచున్నాము. మీరెరిగియున్నట్టు మేము ఇచ్చకపు మాటలనైనను ధనాపేక్షను కప్పిపెట్టు వేషమునైనను ఎన్నడును వినియోగింపలేదు; ఇందుకు దేవుడే సాక్షి.

వచ్చేసంచికే......

## క్రైస్తవనాడు ప్రత్యేక సంచిక

ఆశ్చర్యకర సంగతులు! నూతన పాఠకులు సంప్రదించి పొందండి. ఆధ్యాత్మిక మేలుకై!!

★ క్రీస్తునందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచు, మా ద్వారా ప్రతి స్థలమందు ఆయననుగూర్చిన జ్ఞానముయొక్క సువాసనను కనపరచుచున్న దేవునికి స్తోత్రము. రక్షింపబడువారిపట్లను నశించువారిపట్లను మేము దేవునికి క్రీస్తు సువాసనయై యున్నాము. నశించువారికి మరణార్థమైన మరణపు వాసనగాను రక్షింపబడువారికి జీవార్థమైన జీవపు వాసనగాను ఉన్నాము. కావున ఇట్టి సంగతులకు చాలినవాడెవడు? మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె ఉండక, నిష్కాపట్యముగలవారమును దేవునివలన నియమింపబడిన వారమునైయుండి, క్రీస్తునందు 'దేవునియెదుట' బోధించుచున్నాము.

RNI APTEL/2006/17980

★ కీడు చేయుటకై వారి పాదములు పరుగులెత్తును




# NURSING ADMISSIONS 2009-10

The fear of the Lord is the beginning of wisdom... Prov. 9:10

## St. Luke's School of Nursing-Estd. 1988

(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)

Course offered : General Nursing & Midwifery
Duration : 3 1/2 years
Eligibility : A pass in (10+2/ P.D.C.,/ V.H.S.E./H.S.E)
Age : 17-35 years (candidate should be medically fit)





## St. Luke's College of Nursing (female)

(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)

## Smt. Vijaya Luke College of Nursing male & female

(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)

Course offered : B. Sc Nursing
Duration : 4 years
Eligibility : A pass in 10+2 (with Physics, Chemistry and Biology as optional subjects)with 45% in(PCBE)
Age : 17-35 years

Years of Nursing Excellence 20 1988 2009
Lukes
GOD'S OWN PEOPLE

## St. Luke's MPHW (F) Training Centre

(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)

Course offered: MPHW (F)
Duration :18 mONTHS
Eligibility :A pass in 10th Class
Age : 17-35 years (candidate should be medically fit)

St. Luke's School & College of Nursing
# 49, Sea Rock Building, Daspalla Hills, VSP-3.
Tel:0891-3062414, Fax: 0891-6616414,
Cell: 99483 41497, 99483 41496.
Web: stlukes.ac.in

The Correspondent
Smt. Vijaya Luke College of Nursing
# 30-12-13, Ranga Street, Dabagardens, vsp-20
Tel & Fax 0891-6631625, Cell:09951426625
E-mail: vijayalukecollegeofnursing@gmail.com





మునుపటి సంచికలో ఈ చిత్రంలో కొంత భాగం చిన్నదిగా ఇవ్వబడింది. అనేక మంది పాఠకులు దానిపై స్పందించి క్రైస్తవనాడును అభినందిస్తూ చిత్రం కొంచెం పెద్దదిగా ఇస్తే బాగుంటుందన్న వారి సూచన మేరకు ఇది ఇవ్వబడింది. ఇట్టి వాటిపై సంపూర్ణ వివరణ ఇచ్చేందుకు పూనుకున్న మాకు మీరు తెలిపే అభినందనలే బలం. బైబిలుకు సంబంధించిన ప్రతీ వివరణ మా వినికిడిలోకొస్తే ఇచ్చేందుకు మేమెప్పుడూ సిద్ధమే. ఇందుకు సంబంధించిన వివరణ మాకు ఇచ్చి సహకరించిన **రాష్ట్ర పురాతత్వ పరిశోధన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, క్రీస్తునందు సహోదరులు శ్రీ కె. చిట్టిబాబు** గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఆ వివరాలన్నీ వచ్చే ప్రత్యేక సంచికలో పాఠకులు చదువగలరు. అంతకు మించిన వివరాలు మీకేమైనా తెలిస్తే తప్పక మాకు తెలియజేయండి. ఆ తదుపరి సంచికల్లో వాటిని ప్రచురించగలం. తెలుగు బైబిలు తర్జుమాను గురించి, తర్జుమాదారులను గురించి క్రైస్తవనాడు పాఠకులకు తెలియజేయాలన్న మా సంకల్పాన్ని ఇన్నాళ్లకు నెరవేర్చినందులకు మరియు 4వ సంవత్సరంలోకి క్రైస్తవనాడును ప్రవేశింపజేస్తునందులకు తండ్రియైన దేవునికి, మన ప్రభువైన యేసుక్రీస్తువారికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. *-ఎడిటర్*







ఇన్నాళ్లు మాకు సహకరించిన పాఠకులు, మినిస్ట్రీల అధిపతులకు మా కృతజ్ఞతలు. ఇకపై కూడా మీ ప్రేమ క్రైస్తవనాడు యెడల అలాగుననే ఉండాలని కోరుతున్నాం. *-క్రైస్తవనాడు ఫ్యామిలీ, కార్యాలయ సిబ్బంది & ఆంధ్ర అంతటానున్న క్రైస్తవనాడు జతపనివారలు*

★ వారి కాళ్ళు పాపముచేయ పరుగెత్తుచున్నవి

*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*